

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 265 గురువారం 24 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar





## 'ఓట్ల చోరీ' ఆరోపణల్లో వాస్తవం లేదు

- ఈసీలో విభేదాలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన బీజేపీ
- ఓట్ల తొలగింపుతో బెంగాల్‌లో తామే ఎక్కువ నష్టపోయామని వెల్లడి
- కమిషనర్ల మధ్య చర్చలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వ్యాఖ్య
- ఎన్నికల్లో గెలవలేకే సంస్థలపై కాంగ్రెస్ దాడి చేస్తోందని ఆరోపణ



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

- టూరిజం సమ్మిట్ లో 'చరైవేతి.. చరైవేతి' శ్లోకాన్ని ఉటంకించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- పర్యాటక అనుకూల విధానాలను వివరించిన కేంద్ర మంత్రి
- పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని వెల్లడి

# హెల్త్ కేర్ హబ్‌గా అమరావతి



- ప్రపంచశ్రేణి సంస్థగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్
- ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు భూమిపూజ చేసిన సీఎం చంద్రబాబు
- "ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రావడం అమరావతికి గర్వకారణం
- అమరావతిలో నిర్మించే ఈ ఇనిస్టిట్యూట్ ప్రపంచశ్రేణి సంస్థగా ఎదగాలి
- కంటి చికిత్సలే కాకుండా పరిశోధన, శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.
- నో పోల్, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ సిటీగా అమరావతి.

**అమరావతి**

దేశవ్యాప్తంగా అమరావతి గురించి మాట్లాడుకుంటున్నారని, కానీ రాష్ట్రంలోనే దాని ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి సీఎం భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. అమరావతిలో 12 ఎకరాల్లో నిర్మించే ఎల్వీ ప్రసాద్ - మిగతా3లో



# ఎడతెరిపి లేని భారీ వర్షం

- తీవ్ర వాయుగుండం ప్రభావం
- గోదావరి జిల్లాల్లో దంచికొడుతున్న వానలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి
- లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి

**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయు గుండం ప్రభావంతో ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురు స్తున్నాయి. ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాజమ హేంద్రవరం నగరంలో 55 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కారణంగా నగరంలోని - మిగతా3లో

## 'సర్'పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

- ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం
- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు
- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ




# కూటమి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్
- శాప్ కార్యాలయం వద్ద దాడి చేసి, బాధితులపైనే కేసులు పెట్టారని ఆరోపణ
- నకిలీ సర్టిఫికెట్లు, జీవోలతో నియామకాలు జరిపి తర్వాత రద్దు చేశారని వెల్లడి
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన జగన్

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

- తెలంగాణకు సునీల్ భన్సల్
- ఏపీకి అరవింద్ భదౌరియా
- రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించిన బీజేపీ
- హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జిగా స్మృతి ఇరానీ
- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమిస్తూ ఆదేశాలు





## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్

# రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు



- రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా 4 కొత్త పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటు
- మంత్రివర్గ సమావేశంలో 60కి పైగా అంశాలపై కీలక నిర్ణయాలు
- చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం
- ఐటీ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాలకు పెట్టుబడుల ఆకర్షణపై కేబినెట్ దృష్టి
- క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ కింద ఏడు సంస్థలకు భూమి, కార్యాలయ స్థలం, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు నిర్ణయం

**అమరావతి**

రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా 4 కొత్త కమిషనరేట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాజధానిలో మౌలిక వసతులకు మరో 2 వేల కోట్లకుపైగా కేటాయించింది. భారీ పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు, విద్యుత్ మౌలిక వసతులకు సంబంధించిన కీలక ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పలు రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం చేసింది. ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. దాదాపు 4గంటల పాటు సమావేశమైన మంత్రివర్గం 60కిపైగా అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. కొత్తగా రాజమహేంద్రవరం, - మిగతా3లో

# దక్షిణాఫ్రికాలో దారుణం

- దక్షిణాఫ్రికాలో దారుణమైన కాల్పుల ఘటన
- ఇంట్లో పార్టీ చేసుకుంటుండగా జరిపిన దాడిలో 11 మంది మృతి
- మృతుల్లో గర్భిణీ మహిళ కూడా ఉన్నట్టు వెల్లడి
- నిందితుల కోసం 72 గంటల ఆపరేషన్ ప్రారంభించిన పోలీసులు
- మృతుల్లో కొందరికి నేర చరిత్ర ఉన్నట్టు ప్రాథమిక విచారణలో గుర్తింపు



# కూటమి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు

డీఎస్సీ అక్రమాలపై విజయవాడలోని క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కార్యాలయం వద్ద తమ పార్టీ నేతలు నిరసన ప్రదర్శన చేపట్టారని, ఈ సందర్భంగా తమ నేతలపై దాడి జరిగిందని వైసీపీ అధినేత జగన్ నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. డీఎస్సీ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని జగన్ డిమాండ్ చేశారు. గవర్నర్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, డీఎస్సీ కుంభకోణం ఎలా జరిగిందో ఆధారాలతో సహా గవర్నర్ కు వివరించినట్లు తెలిపారు. శాప్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి తీసుకున్నప్పటికీ, అదే సమయంలో, అదే ప్రదేశంలో టీడీపీ గూండాలు ధర్నా నిర్వహించారని ఆరోపించారు. గతంలో 'సాక్షి' కార్యాలయాలపై దాడి చేసిన వారే ఈ దాడిలో పాల్గొని, నిరుద్యోగ యువత, వైసీపీ కార్యకర్తలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బాధితులపైనే ప్రభుత్వం తీవ్రమైన సెక్షన్లతో కేసులు నమోదు చేయడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ రెండు ఘటనలతో పాటు డీఎస్సీ పరీక్షల నిర్వహణ నుంచి అభ్యర్థుల నియామకాల వరకు జరిగిన అక్రమాల తీరును గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు జగన్ వివరించారు. ఎస్‌సీఈఆర్‌టీకి నేతృత్వం వహిస్తున్న ఒకే



వ్యక్తికి ప్రశ్నపత్రం రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఈ పరీక్షల్లో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంక్ వచ్చినా ఉద్యోగం ఇవ్వలేదని, ఇది ప్రశ్నపత్రం లీక్ అయిందనడానికి నిదర్శనమని వైసీపీ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. తమకు కావాల్సిన వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రత్యేక జీవోలు జారీ చేసి, నియామకాలు పూర్తయ్యాక వాటిని రద్దు చేశారని, ఇది అక్రమాలకు బలమైన ఆధారమని జగన్ అన్నారు. కొందరు అభ్యర్థులు కనీసం టెట్ పరీక్ష కూడా రాయకుండానే ఉద్యోగాలు పొందారని, ఈ విధంగా 372 మందిని నిబంధనలకు విరుద్ధంగా నియమించారని ఆరోపించారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోని సాఫ్ట్‌బాల్, జూడో సంఘాలు జారీ చేసిన నకిలీ క్రీడా ధ్రువపత్రాలతో కొందరు ఉద్యోగాలు సంపాదించారని, ఈ విషయంలో శాప్, సంబంధిత సంఘాల మధ్య పరస్పర విరుద్ధ ప్రకటనలు వస్తున్నాయని తెలిపారు. ఉద్యోగాల అమ్మకాలకు సంబంధించిన ఆడియో, వీడియో ఆధారాలు సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని జగన్ విమర్శించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అన్ని ఆధారాలు ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నందున, మంత్రి లోకేశ్ రాజీనామా చేసి, సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటివని జగన్ గుర్తుచేశారు. ఈ అక్రమాలపై న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# అంబటి అడ్డంగా బుక్కైనట్టేనా

**గుంటూరు :** లిక్కర్ స్కామ్‌లో ఈడీ నోటీసులు ఇస్తే 90 ఎంఎల్ డైలాగులు చెప్పిన అంబటి రాంబాబుకు అసలు నిజం తెలుసు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేయడంతో ఆయన గారికి అసలు భయం పట్టుకుంది. తొలుత ఈడీ నోటీసులే రాలేదని, తనకేమీ తెలియనట్లు అమాయకపు నటన ప్రదర్శించిన అంబటి.. తీరా విషయం ముదిరి పాకాన పడటంతో నాకేం భయం లేదు.. ఆరోగ్యం కుదుటపడ్డాక విచారణకు వెళ్తా అంటూ కొత్త కవరింగ్ కథనాలు మొదలుపెట్టారు. ఎందుకంటే ఆయన దందాపై పూర్తి సాక్ష్యాలు ఈడీ వద్ద ఉన్నాయి.అంబటి రాంబాబు ఎంత నాటకమాడినా మద్యం కుంభకోణంలో ఆయన పాత్రను దర్యాప్తు సంస్థలు పక్కా ఆధారాలతో పట్టుకున్నాయనేది బహిరంగ రహస్యంగా మారింది. అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీ ఎత్తున సాగిన మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఈడీ ఈ నోటీసులు జారీ చేసింది. మద్యం విధానంలో జరిగిన అవకతవకలు, నిధుల మళ్లింపు, మనీలాండరింగ్ కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా ఆయనను ఆదేశించింది.ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా, విక్రయాల ప్రక్రియలో అంబటి రాంబాబు పాత్రపై ఈడీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. మద్యం అక్రమ రవాణాకు సంబంధించిన సబ్ కాంట్రాక్టులను నిబంధనలకు విరుద్ధంగా అంబటి బినామీ సంస్థలకు కట్టబెట్టారనే అభియోగాలు దర్యాప్తులో తెరపైకి వచ్చాయి. మద్యం సిండికేట్ల నుంచి ముడుపులు ఎలా మళ్లాయి, వాటి వెనుక ఉన్న బినామీ నెట్‌వర్క్, డొల్ల కంపెనీల ఆర్థిక లావాదేవీలపై అధికారులు లోతైన ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే పీఎంఎల్ఏ చట్టం కింద అంబటికి నోటీసులు జారీ చేసి సమగ్ర వివరణ కోరింది.ఈ నోటీసుల వ్యవహారాన్ని అంబటి దాచి పెట్టే ప్రయత్నం చేశారు. రెండు వారాలుగా అనారోగ్య కారణాలతో తాను హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నానని, ఈ క్రమంలోనే ఈడీ అధికారులు ఫోన్ చేసి ఈనెల 11నే నోటీసులు పంపినట్లు



చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే నోటీసులు చేతికి రాకపోవడం వల్లే విచారణకు రాలేకపోయానని, ఏ కేసులో నోటీసులు ఇచ్చారనేది పత్రాలు చూస్తే తప్ప స్పష్టత రాదని అధికారులకు తెలిపినట్లు సమాచారం. మరోవైపు, ఈవారంలోనే హైదరాబాద్ , విజయవాడలోని ఈడీ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏపీ లిక్కర్ స్కామ్‌పై ఓవైపు రాష్ట్ర సిట్ , మరోవైపు ఈడీ దర్యాప్తును ముమ్మరం చేస్తుండటంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురు కీలక వ్యక్తులు, ప్రజాప్రతినిధులు దర్యాప్తు సంస్థల విచారణను ఎదుర్కొంటున్నారు. కారుమూరి, ఆయన కుమారుడు జైలు పాలయ్యారు. అంబటి తనకేమీ సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసినా.. ఆధారాల్లేకుండా ఈడీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉండదు.జగన్ హయాంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే తన బినామీలుగా ప్రచారంలో ఉన్న సుబ్బారెడ్డి, పురుషోత్తం అనే వ్యక్తులను రంగంలోకి దించిన అంబటి.. వారికి మద్యం సరఫరా, డిస్ట్రిబ్యూషన్ కాంట్రాక్టులు కట్టబెట్టారని విచారణలో తేలినట్లు సమాచారం. ఆ కాంట్రాక్టర్ల వద్ద నుంచి భారీ ఎత్తున కమిషన్లు, నిధులు దండుకున్న వైనంపై సిట్, ఈడీలకు సదరు బినామీలే స్వయంగా పూసగుచ్చినట్లు వివరాలు ఇచ్చేశారని, డబ్బులు ఎలా మార్పిడి జరిగాయో ఆధారాలతో సహా అప్పగించారని ప్రచారం జరుగుతోంది.అంబటి గారు అడ్డంగా దొరికిపోవడంతోనే ఇప్పుడు అసలైన వణుకు మొదలైంది. ఇప్పటికే నేతలు కారుమూరి నాగేశ్వరరావు లాంటి వారు జైలు బాట పట్టిన దృశ్యాలు కళ్లముందు కదులుతుండటంతో, ఎక్కడ ఈడీ అధికారులు తనను కూడా నేరుగా అదుపులోకి తీసుకుని రిమాండ్ కార్డ్ ఇస్తారోనని ఆయన భయాందోళనకు గురవుతున్నారు. సాధారణ పోలీసు కేసుల్లా కాకుండా, ఈడీ చట్టం కింద అరెస్ట్ అయితే అంత సులువుగా బెయిల్ రాదని, ఎంతటి వారికైనా కటకటాలు తప్పవని తెలిసి ఆయన నిద్రలేని రాత్రులు గడుపుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.టివి ఛానళ్లలో ఎదుటివారిపై పంచ్‌లు వేస్తూ, వెటకారాలతో కాలక్షేపం చేసిన అంబటి రాంబాబుకు.. ఇప్పుడు తన సొంత బినామీలే ఇచ్చిన వాంగ్మూలాలు పెద్ద ఉచ్చుగా మారాయి. మైకుల ముందు నాకేం భయం లేదు అని ఎంత గంభీరంగా నటించినా, లోలోపల మాత్రం ఈడీ అరెస్ట్ వారెంట్ ఎప్పుడు తలుపు తడుతుందోనని బెదిరిపోతున్నారనేది స్పష్టమవుతోంది. గతంలో నడిపిన లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే, ఈడీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఆరోగ్యం సాకుగా చూపే కవరింగ్ డ్రామాలు ఇకపై చెల్లకపోవచ్చు.పెద్ద ఉచ్చుగా మారాయి. మైకుల ముందు నాకేం భయం లేదు అని ఎంత గంభీరంగా నటించినా, లోలోపల మాత్రం ఈడీ అరెస్ట్ వారెంట్ ఎప్పుడు తలుపు తడుతుందోనని బెదిరిపోతున్నారనేది స్పష్టమవుతోంది. గతంలో నడిపిన లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే, ఈడీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఆరోగ్యం సాకుగా చూపే కవరింగ్ డ్రామాలు ఇకపై

# పిఠాపురంలో పవన్ మార్క్

**కాకినాడ :** డిప్యూటీ సీఎం క్యాంపు ఆఫీసును పిఠాపురానికి మార్చాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నారు తన వద్దకు సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజల అర్జీలను స్వీకరించడానికి, స్థానిక సమస్యలను నేరుగా పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన పార్టీ కమిటీ పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్‌నే పిఠాపురానికి తరలించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.తన పర్యటనల్లో అనేకమంది ప్రజలు వినతిపత్రాలు చేతుల్లో పట్టుకుని కిలోమీటర్ల మేర నిలబడుతుండటం తనను తీవ్రంగా ఆలోచింపజేసిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పిఠాపురం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు , వారి వినతులను స్వీకరించేందుకు జనసేన తరపున ఒక ప్రతినిధి కమిటీని నియమించినప్పటికీ, ఆ కమిటీ బాధ్యతాయుతంగా పనిచేయడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడంపై అసహనం వ్యక్తం చేసిన ఆయన, ఇకపై బాధ్యతలను నేరుగా తమ ప్రభుత్వ యంత్రాంగమే చూసుకుంటుందని స్పష్టం చేశారు.స్థానిక నాయకత్వం , కమిటీ పనితీరు సరిగా లేకపోవడంతో, తానే స్వయంగా ప్రజా సమస్యలను పర్యవేక్షించాలని నిర్ణయించుకున్నట్లు పవన్ పేర్కొన్నారు. అందులో భాగంగానే డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్ సేవలను పిఠాపురానికి విస్తరించడం, ఇక్కడి నుంచే నిర్వహించేలా మార్పులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. పూర్తిస్థాయి క్యాంప్ ఆఫీస్ ఏర్పాటుకు మరో మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత స్థానిక పాలన, ప్రజా అర్జీల స్వీకరణ అంతా పిఠాపురం నుంచే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.తనను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి పనులతో పాటు ప్రజల



వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ నిర్ణయంతో పిఠాపురం నియోజకవర్గం త్వరలోనే రాష్ట్ర రాజకీయాలకు , పాలనకు కేంద్రబిందువుగా మారనుంది.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీకి అవసరమైన మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ , ఆధునిక సదుపాయాల సమకూర్చే దిశగా దాదాపు రూ. 1,500 కోట్ల వ్యయంతో బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిఠాపురం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పాలనాపరమైన, ఆర్థికపరమైన సంస్కరణలను వేగవంతం చేస్తున్నారు.ప్రత్యేకించి నియోజకవర్గంలో భూగర్భ జలాల పునరుద్ధరణ, గ్రామీణ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెరువుల సుందరీకరణకు పవన్ ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఫకృద్దీన్ పాలెంలో మైసమ్మ చెరువును రూ. 73 లక్షలతో సుందరీకరించి వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ ఎయిర్ జిమ్ వంటి వసతులతో గ్రామ ప్రజలకు ఆహ్లాదకర కేంద్రంగా తీర్చిదిద్దారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 6 కోట్లకు పైగా వ్యయంతో 14 చెరువులను ఆధునీకరించి, గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభను తీసుకువస్తున్నారు.పట్టణ పర్యావరణం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ రహదారికి సమీపంలో ఆరు ఎకరాల విస్తీర్ణంలో రూ.1.83 కోట్ల వ్యయంతో పీఠికాపుర వనం పట్టణ అటవీ ప్రాజెక్టును ఆవిష్కరించారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ఏర్పాటు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ, మోడల్ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణతో పాటు రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతున్నారు. పిఠాపురం పుణ్యక్షేత్రమైనందున పర్యాటకాభివృద్ధికి సైతం పెద్దపీట వేస్తున్నారు.అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు , పరిపాలనా వేగాన్ని పెంచేందుకు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కి స్వయంప్రతిపత్తి హోదాను కల్పించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పనిచేసే ఈ సంస్థ ద్వారా ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులు, ఆర్థిక వృద్ధి , ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న ఈ చొరవలతో పిఠాపురం రూపురేఖలు వేగంగా మారుతున్నాయి. ఆర్థిక వృద్ధి , ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న ఈ చొరవలతో పిఠాపురం రూపురేఖలు వేగంగా మారుతున్నాయి.

## హెల్త్ కేర్ హబ్‌గా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

ఐ ఇన్‌స్టిట్యూట్ ఏడాదికి 3 లక్షల మందికి చికిత్స అందించేలా ప్రపంచశ్రేణి సంస్థగా మారాలని సీఎం ఆకాంక్షించారు. కంటి వైద్య సేవలకే పరిమితం కాకుండా పరిశోధన, శిక్షణతో పాటు ప్రత్యేక ఐ అండ్ బ్రెయిన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నోపోల్, బ్లూ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, కార్బన్ న్యూట్రల్, డీప్‌టెక్ క్యాపిటల్‌గా అమరావతిని నిర్మిస్తున్నామని తెలిపారు. జన్మభూమిలో ప్రతిష్ఠాత్మక సంస్థను ఏర్పాటు చేస్తున్న జీఎన్ రావు, జాస్తి వెంకట్‌లను అభినందిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు మరోసారి అభినందనలు తెలిపారు.
"ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రావడం అమరావతికి గర్వకారణం. అమరావతిలో నిర్మించే ఈ ఇనిస్టిట్యూట్ ప్రపంచశ్రేణి సంస్థగా ఎదగాలి. కంటి చికిత్సలే కాకుండా పరిశోధన, శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఐ అండ్ బ్రెయిన్ సెంటర్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం. నో పోల్, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ సిటీగా అమరావతి. కార్బన్ న్యూట్రల్, డీప్‌టెక్ కాపిటల్ సిటీగా అమరావతి మారుతుంది. అమరావతి హెల్త్ కేర్ హబ్‌గా మారుతుంది. క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ గేమ్ ఛేంజర్స్ అవుతాయి. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు ప్రణాళికలు రచించాం. భవిష్యత్తు అంతా ఇన్నోవేషన్స్ రంగానిదే. ప్రతి ఆవిష్కరణకు అమరావతే వేదిక కావాలి. సుధా, వెంకట్ జాస్తిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నేత్ర వైద్యంలో దేశంలోనే నెంబర్‌వన్ సంస్థ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్. నాలుగు దశాబ్దాలకు ముందే ప్రజలకు సేవ చేసేందుకు ముందుకొచ్చారు. ఇప్పటివరకు 3 కోట్ల మందికి చికిత్స చేశారు. అమరావతిలో కట్టే ఇనిస్టిట్యూట్, ప్రపంచంలోనే నెంబర్‌వన్ కావాలి. అమరావతిలో 12 ఎకరాలు ఇచ్చాం, ఇంకా కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధం. ఏటా 3 లక్షల మందికి చికిత్స చేస్తామని చెప్పారు. పరిశోధనా కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్లోబల్ స్థాయిలో క్యాంపస్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచంలో ఆరో అతిపెద్ద ఐ ఇనిస్టిట్యూట్ నెలకొల్పారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.
"ప్రపంచమంతా మెచ్చే నగరంగా అమరావతి మారుతుంది. మన అమరావతిని ప్రపంచమంతా గుర్తిస్తోంది. ప్రపంచంలో ఆరు దేశాల్లోనే క్వాంటమ్ ఉంది, అమరావతికీ వస్తుంది. 21 కంపెనీలు స్టార్టప్‌లతో ముందుకొచ్చాయి. ఏఐ, డేటా సెంటర్, క్వాంటమ్, డీప్ టెక్నాలజీ వస్తున్నాయి. కర్నూలులో అన్ని రకాల డ్రోన్లను తయారు చేస్తున్నారు. సాంకేతికతను అందిపుచ్చుకునే బాధ్యత యువతరానిదే. అమరావతికి అనేక ఉన్నత విద్యాసంస్థలు వచ్చాయి, వస్తున్నాయి. అమరావతిలో రూ.60 వేల కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం. అమరావతికి స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం వస్తాయి. అమరావతి రైతుల త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయి."

## రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు

-మొదటిపేజీ తరువాయి

గుంటూరు, తిరుపతి, కర్నూలు కమిషనరేట్ల ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. రాజమహేంద్రవరం కమిషనరేట్‌లో 3 జోన్లు, అమరావతి క్యాపిటల్ రీజియన్, తెనాలి కలిపి గుంటూరు కమిషనరేట్‌లో 4 జోన్లు ఉండనున్నాయి. తిరుపతి కమిషనరేట్‌లో తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీసిటీ జోన్లు ఏర్పాటు చేయనున్నారు. కర్నూలు కమిషనరేట్‌లో 2 జోన్లతో పాటు 5 సబ్ డివిజన్లు ఉండేలా నిర్ణయించారు.
'రాజధాని అమరావతి గ్రామ పంచాయతీల్లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పనులకు పరిపాలనా అనుమతిని 904 కోట్ల నుంచి 1548.98 కోట్లకు కేబినెట్ పెంచింది. అదనంగా 644.98 కోట్లతో నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, స్టార్మ్ వాటర్ నెట్‌వర్క్, రోడ్లు, వీధి దీపాల పనులను విస్తరించనుంది. అసెంబ్లీ భవన స్పైర్, రూఫ్, లిఫ్టులు తదితర నిర్మాణ పనులకు 661 కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఒక ఎకరం కన్నా తక్కువ పొడి, జరీబు భూములు ఇచ్చిన అర్హులైన రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనలు సవరించింది. ఇప్పటికే 1304 మంది ఇలాగా భూయజమానులకు చెల్లించిన 5.04 కోట్ల యాన్యుటీని ర్యాటిఫై చేసింది.'

**ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు:**
ఐటీ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాలకు పెట్టుబడుల ఆకర్షణపై కేబినెట్ దృష్టి సారించింది. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ కింద ఏడు సంస్థలకు భూమి, కార్యాలయ స్థలం, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. విద్యుత్, ఇంధన రంగంలో ఆర్థికపరమైన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు హడ్కో రుణం వెయ్యి కోట్లకు, మరో 500 కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇచ్చింది. పర్యాటక రంగంలో పలు ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పరిపాలనాపరంగా న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా అవగాహన కార్యక్రమాల ప్రచారం కోసం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను గుర్తించి, ధ్రువీకరించి, ఎంప్యానెల్ చేసేలా ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆహార ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్, స్టీల్, సిమెంట్, పారిశ్రామిక పార్కులు, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలపైనా కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ భూముల కేటాయింపులు, ఎక్సైజ్ పాలసీ, వార్డు సచివాలయాల్లో పదోన్నతి మార్గాల ఏర్పాటు తదితర అంశాలకు కూడా ఆమోదం తెలిపింది.

## ఎడతెరిపి లేని భారీ వర్షం

-మొదటిపేజీ తరువాయి

రైల్వేస్టేషన్, బస్టాండ్, శ్యామలా సెంటర్, హైటెక్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో రహదారులపై



భారీగా వరద నీరు నిలిచిపోయింది. రోడ్లన్నీ చెరువులను తలపిస్తుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటిలో ప్రయాణించలేక తీవ్ర అవస్థలు పడ్డారు. జిల్లాలోని గోపాలపురం మండలంలో అత్యధికంగా 89 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డైంది. దేవరపల్లి మండలంలో 75.2, నల్లజర్లలో 69, అనపర్తిలో 65.6 మిల్లీమీటర్ల వాన కురిసింది. సీతానగరం, కడియం, చాగల్లు మండలాల్లో 55 మి.మీకి పైగా వర్షం పడింది. రాయ వరం, రాజమహేంద్రవరం రూరల్, రంగంపేటలో 50 మి.మీ పైగా వర్షపాతం నమోదైం ది. నిడదవోలు, కపిలేశ్వరపురం, పెరవళి, మండపేట, ఉండ్రాజవరం, రాజానగరం, కోరుకొండ మండలాల్లో 36 మి.మీ వర్షం కురిసింది. తాళ్లపూడి, గోకవరం, కొవ్వూరు, బిక్కవోలులో మోస్తరు వర్షం పడుతోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురంతో సహా జిల్లా వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి.

**పర్యాటకులకు నో ఎంట్రీ**
పోలవరం జిల్లాలోనూ పలు చోట్ల వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాల దృష్ట్యా పొల్లూరు సహా జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల్లో జలపాతాలు ఉప్పొంగుతున్నాయి. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందుస్తు చర్యలు చేపట్టారు. ఆయా జలపాతాలు, పర్యాటక ప్రాంతాలకు సందర్శకులను అనుమతించడం లేదు.

**24 గంటలూ కంట్రోల్ రూమ్**
రానున్న మూడు రోజుల పాటు రంపచోడవరం డివిజన్ పరిధిలో భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయంలో 24 గంటలూ అందుబాటులో ఉండేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సిబ్బందికి షిఫ్ట్‌ల వారీగా విధులు కేటాయించారు. వర్షాలు, వరదలు, పిడుగులు లేదా ఇతర అత్యవసర పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 425 2531 కు ఫోన్ చేసి తెలియజేయాలని అధికారులు సూచించారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాల మార్పు

-మున్సిపల్ ఎన్నికల వేళ జగన్‌కు భారీ షాక్.. షాక్ ఇచ్చిన బీటెక్ రవిలి

-మున్సిపాలిటీ పరిధిలో టీడీపీకి ప్రజల నుంచి వస్తున్న స్పందనకు ఈ చేరికలు

-పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి

-వైసిపి నుండి టిడిపిలోకి 50 కుటుంబాలు చేరికలు

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పులివెందులలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పులివెందుల మున్సిపాలిటీలోని జెండామాను వీధికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పులివెందుల టీడీపీ నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో జెండామాను చిన్నతో సహా 50 కుటుంబాలు టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నూతనంగా పార్టీలో చేరిన నాయకులు,



కార్యకర్తలకు సాదరంగా స్వాగతం పలికారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో టీడీపీకి ప్రజల నుంచి వస్తున్న స్పందనకు ఈ చేరికలు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు టీడీపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో పులివెందుల టీడీపీ నాయకులు, మద్దూరు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఉర్దు ఊహజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,పులివెందుల పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నల్లాగారి భాస్కర్ రెడ్డి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం

-ఘనంగా ముగిసిన శ్రీరంగడి నూలు పూజ ఉత్సవాలు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం బుధవారం ఘనంగా రంగా రంగా వైభవంగా జరిగింది. శ్రీ రంగనాథ స్వామి నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు .ఈ కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యంగా మహిళా భక్తులు విరివిగా పాల్గొన్నారు. చల్లా వంశీయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవ కార్యక్రమానికి ఉభయ దారులు భక్తులు హాజరయ్యా రు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం అన్న సంతర్పణ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో చల్లా వంశీయులు నారాయణస్వామి, చంద్రశేఖర్ నాయుడు చల్లా వంశీయులు హాజరయ్యారు. ఆలయ దేవస్థానం



మాజీ చైర్మన్ సుధీకర్ రెడ్డి , ఈవో కెవి రమణ, శ్రీ అంకాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్, శ్రీ చైతన్య విద్యా సంస్థల అధిపతి నారాయణరెడ్డి, మేడం దినేష్ కుమార్ గుప్తా



,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు పలువురు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ అరటి పొలాలను సందర్శించిన జర్మనీ టీంలి

పులివెందుల రూరల్ కదిలించే వార్త సెప్టెంబర్ 23

పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని అక్కులాగారిపల్లి గ్రామంలో అరటి పొలాలను జర్మనీ టీం eTJjJTTIGGaarl అధికారులు విజిట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ రైతుల పొలమ్ము రసాయనిక వ్యవసాయ రైతులపొలములను విజిట్ చేసి రెండిటిని పోల్చడం జరిగింది. ఇందులో ప్రకృతి వ్యవసాయం లో పండించిన అరటిరైతు వి. రాజశేఖర్ రెడ్డి తోటలో చెట్లు లావుగాను, ఎవుగాను, ఎక్కువ కాయలు దిగుబడి మరియు నాణ్యత కలిగి ఉండడం గమనించారు. అలాగే చెట్లు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవడం, ఎల్ఈనో ప్రభావంలో తక్కువ నీటి ఎద్దడి ఉన్నప్పటికీచెట్లు ఏవుగా పెరగడం, వేర్లు దృడంగా ఉండడం, మల్చింగ్ చేయడం వల్ల భూమిలో తేమ శాతం బాగా ఉండడం,మరియు భూమిలో వేడి తక్కువగా ఉండడం గమనించడమైనది. రసాయన పద్ధతిలో సాగుచేసిన అరటి తోటలో దీనికి పూర్తి భిన్నంగా ఉండడం గమనించారు. తరువాత ప్రకృతి వ్యవసాయ రైతు నారాయణరెడ్డి ని జర్మనీ శాస్త్రవేత్తలు కొన్ని ప్రశ్నలు వేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయడానికి గల కారణాలు, ప్రకృతి వ్యవసాయం వల్ల



కలిగిన లాభాలు, నీవు వాడినటువంటి ఉత్పత్తులు తెలియజేయమని నారాయణరెడ్డిని అడగగా తాను సంతృప్తికరమైన సమాధానాలు చెప్పడం జరిగింది. నేను 2018 సం " ప్రకృతి వ్యవసాయం చేస్తున్నప్పటికి సరియైన అవగాహన లేక సమయం లో మా గ్రామానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కరరెడ్డి వచ్చి పి ఎమ్ డి ఎస్ వేయించడం అరటి లో అంతర పంటలు బార్డర్ క్రాప్ వేయించడం వల్ల అదనపు ఆదాయం పొందడమే కాకుండా ఆరోగ్య కరమైనా ఆకుకూరలు, కూరగాయలు. తిని ఆరోగ్యాంగా ఉండడమే కాకుండా వైద్య ఖర్చులు తగ్గించుకొని సంతోషం గా



ఉన్నాము అన్ని రకాల ఇన్పుట్స్ తయారీ లోను మోడల్స్ వేయించడం లో ఎప్పటి అప్పుడు సహకరిస్తున్న వారికీ ధన్యవాదములు తెలియ జేసుకొంటున్నాను అని రైతు తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో...జర్మనీ నుండి వచ్చిన IRISH ,సంగీత అగర్వాల్ స్టేట్ టీమ్ (RYSS)మురళీధర్ ..రీసెర్చ్ డైరెక్టర్ .వరప్రసాద్ IGGAARL నుండి శివారెడ్డి లలితా, గుల్జర్ , జలాల్, అనిత ,స్వాతి ,, రైతు నారాయణ రెడ్డి వై ఆర్ ఎఫ్ పూజిత లు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికలు సమీపించగానే నిధుల విడుదల ఎందుకులి?

-బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్

కడప, సెప్టెంబర్ 23: కదిలించే వార్త

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం నగరాలు, పురపాలక సంస్థలకు పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ప్రశ్నలు లేవనెత్తారు. బుధవారం కడప నగరంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..కడప జిల్లాకు సుమారు రూ.266 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం, ఎన్నికల సమయంలో ప్రజలను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలుగా కనిపిస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలను ఎన్నికలతో సంబంధం లేకుండా నిరంతరం పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు వయస్సు ఆధారంగా ఇచ్చే అదనపు పెన్షన్‌ను పెంచడం కూడా ఎన్నికల సమయాన తీసుకున్న నిర్ణయంగా ప్రజల్లో చర్చ జరుగుతోందని బండి జకరయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు ప్రజల సొమ్ము, అవి ఎన్నికల ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా అవసరాల కోసం వినియోగించాలి అని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపించినప్పుడే అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయడం కంటే, ఐదేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య విలువలు, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తుందని బండి జకరయ్య తెలిపారు. ఎన్నికల సమయంలో హామీలు, నిధుల ప్రకటనలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నాల కంటే, ప్రజల సమస్యలను వాస్తవంగా పరిష్కరించడమే ప్రభుత్వానికి ప్రధాన బాధ్యత అని అన్నారు. కడప పట్టణంతో పాటు జిల్లాలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న



అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు బండి జకరయ్య తెలిపారు. విలేకరుల సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, కిషోర్, కరీం, రత్నం, వన్నూరు, శ్రీను, సిద్దయ్య పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 'ఒక నెల – ఒక నియోజకవర్గం'

-తహసీల్దార్ నజీర్ అహ్మద్

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 23:

గ్రామీణ ప్రాంతాల్లోని రెవెన్యూ సమస్యలను వేగంగా,పారదర్శకంగా పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని చేపడుతోందని పులివెందుల తహసీల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు.తహసీల్దార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఈ నెల 25వ తేదీ శుక్రవారం నాడు పులివెందుల రింగ్ రోడ్డులోని న్యాక్ భవనం సమీపంలో గల 'వైఎస్సార్ ఇస్టా' (వై.ఎస్.ఆర్ ఇస్తా ) ప్రాంగణంలో ఈ ప్రత్యేక పరిష్కార వేదిక జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని రోజంతా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటారని,రెవెన్యూ డివిజనల్ అధికారి,జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఆర్వోఆర్,వెబ్‌ల్యాండ్ రికార్డుల సవరణ,సరిహద్దు వివాదాలు,దారి తగాదాలు,సాదాబైనామా క్లెయిములు,నామమాత్రపు ఖాతాలను సాధారణ ఖాతాలుగా మార్చడం,ఎల్పీఎంలో పాత సర్వే నంబర్ల లింకింగ్ లోపాలు,కుటుంబ ఆస్తి పంపకాలు,భూ ఆక్రమణలు వంటి సమస్యలపై ప్రజలు నేరుగా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ?ఈ కార్యక్రమం నాలుగు విడతల్లో కొనసాగుతుందని,మొదటి సందర్శనలో ఫిర్యాదుల స్వీకరణ,రెండో విడతలో ధ్రువీకరణ–పరిష్కారం,మూడో విడతలో విచారణ–తీర్మానం,నాల్గో విడతలో సమస్య ముగింపుతో పాటు ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని వివరించారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలు,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ నజీర్ అహ్మద్ కోరారు.



# ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 సెప్టెంబర్

తిరుపతి జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యూ సి గోదామును బుధవారం జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు తో కలసి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట భాగ్యలక్ష్మి, పవన్ సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నగరిగుట్ట ఎస్సీ కాలనీలో తాగునీటి కుళాయిల్లో మురుగునీరు..

-కలుషిత నీటిని వాడటంవల్ల ,చిన్నారులు చర్మవ్యాధులు

-రోగాల బారిన పడుతున్న నగిరిగుట్ట వాసులు!





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23:

పులివెందుల పట్టణంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. పట్టణంలోని నగిరిగుట్ట ఎస్సీ కాలనీలో తాగునీటి కుళాయిల ద్వారా మురుగునీరు వస్తుండటంతో స్థానికులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజ్ పైప్‌లైన్లతో పాటు తాగునీటి పైప్‌లైన్లు పక్కపక్కనే ఉండటం, కొన్నిచోట్ల లైన్లు పగిలిపోవడంతో డ్రైనేజ్ నీరు తాగునీటి పైపుల్లో కలిసి సరఫరా అవుతోందని కాలనీవాసులు వాపోతున్నారు.?గత ఐదారు నెలలుగా ఈ ప్రాంతంలోని సుమారు 150 ఇళ్లకు దుర్వాసనతో కూడిన మురుగునీరే సరఫరా అవుతోంది.ఈ కలుషిత నీటిని వాడటం వల్ల కాలనీవాసులు,చిన్నారులు చర్మవ్యాధులు (రాషెస్), అనారోగ్యాల బారిన పడుతున్నారు.తాగునీటి కోసం తప్పనిసరి పరిస్థితుల్లో అదే నీటిని ఉపయోగించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యపై మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినా ఎవరూ స్పందించడం లేదని స్థానికుడు సాయికుమార్ తెలిపారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ తనుజను కలిసి వినతిపత్రం అందజేద్దామంటే,కార్యాలయ సిబ్బంది మీటింగ్‌లో ఉన్నారంటూ,ఇతర కారణాలు చెబుతూ కలవనివ్వకుండా వెనక్కి పంపుతున్నారని మండిపడ్డారు. పైపులైన్లను,మ్యాన్‌హోల్స్‌ను తనిఖీ చేసి వెళ్తున్నారే తప్ప శాశ్వత మరమ్మతులు చేపట్టడం లేదని ఆరోపించారు.?పగిలిపోయిన పైప్‌లైన్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి,స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు

## జేఎన్‌టీయూ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23

పులివెందులలోని స్థానిక జేఎన్‌టీయూ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "యంత్ర 2ఖ26 -- నేషనల్ లెవెల్ టెక్నికల్ ాఎఎజూశింఱబఎ" ను సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. వెంకుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా తెలియజేస్తూ ఈ సాంకేతిక సదస్సుకు రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 400 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో వివిధ సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా IIITDM కర్నూలు వారి సహకారంతో ఇంజినీరింగ్ విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీ మరియు రోబోటిక్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఈ ఆధునిక సాంకేతిక రంగాల్లో ప్రాథమిక పరిజ్ఞానంతో పాటు వాటి ప్రాయోగిక వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా DHAKSHA (RPTO), హైదరాబాద్ వారి సహకారంతో రాయలసీమ ప్రాంతానికి చెందిన సుమారు 150 మంది రైతులకు డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం, వాటి ప్రయోజనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడమే యంత్ర 2ఖ26 ప్రధాన లక్ష్యమని ప్రొఫెసర్ వి. వెంకుగోపాల్ రెడ్డి తెలిపారు.

## పేదల ఇళ్లకు యాజమాన్య హక్కులు కల్పించే దిశగా కీలక అడుగులి

-4,000 కుటుంబాలకు భరోసా. బీటెక్ రవి

-జీవన ప్రమాణాలను, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి నిరంతరం కృషి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23

పులివెందులలోని డీకేటి మరియు ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకొని చాలా ఏళ్లుగా నివాసం ఉంటున్న పేద ప్రజలకు, అలాగే జెమ్మా కాలనీలు మరియు రాజారెడ్డి కాలనీలకు చెందిన వారికి పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు కల్పించే విషయమై నిన్న కలెక్టర్ కి అర్జీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.?ఈ సమస్యను పరిష్కరించే దిశగా స్థానిక ఆర్డీవో మరియు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సుమారు 10 ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి, డీకేడ్ ప్రాంతాల్లోని ఇళ్లను క్షేత్రస్థాయిలో సర్వే చేయడం జరుగుతోందని వివరించారు. ఇళ్లు ఉండి ఓనర్ పేరు పత్రాలలో లేకపోయినా, వాటర్ ట్యాక్స్, కరెంట్ బిల్లుల వంటి ఆధారాలను పరిగణలోకి తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ శాశ్వత ప్రాతిపదికన యాజమాన్య హక్కులు కల్పిస్తామని చెప్పారు. ?దీనివల్ల పేద ప్రజలు బ్యాంకుల ద్వారా రుణాలు పొందడానికి మరియు అత్యవసర సమయాల్లో తమ ఇళ్లను ఉపయోగించుకోవడానికి ఎంతో వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ?ఈ విధంగా పులివెందులలో సుమారు 4,000 ఇళ్లకు యాజమాన్య హక్కులు కల్పించి, వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-పారిశుద్ధ్య మరియు డ్రైనేజీ శుభ్రపరిచే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి

-పులివెందుల మున్సిపల్ కమిషనర్ తనూజ



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు నీటి నిలువలు పారిశుద్ధ్య లోపాల కారణంగా సంభవించే వివిధ వ్యాధులపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ తనూజ పేర్కొన్నారు. బుధవారం పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు వర్షాకాల పరిస్థితులలో తీసుకొనవలసినటువంటి చర్యల గురించి వారు అవగాహన కల్పిస్తూ వర్షం కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలు మరియు బలహీనంగా ఉన్న భవనాల సమీపంలో ఉండరాదని, ఇళ్ల చుట్టుపక్కల నీరు నిలవకుండా ఉంచుకోవాలని, తాగునీటిని బాగా మరిగించి చల్లారిన తర్వాత మాత్రమే త్రాగాలని శుభ్రమైన మరియు సురక్షితమైన నీటిని వినియోగించాలని, చేతులను సబ్బుతో తరచుగా కడుక్కోవాలని, మురుగు కాలువలలో వేయకుండా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని, పారిశుద్ధ సమస్యలను గుర్తించినట్లయితే వెంటనే సమీప వార్డు సచివాలయాన్ని లేదా మున్సిపల్ ఆఫీసులో సమాచారం అందించాలని, వర్షాకాలంలో మున్సిపాలిటీ చేపట్టే దోమల నివారణ ఫాగింగ్ తదితర కార్యక్రమాలకు ప్రజలు సహకరించి క్లీన్ మున్సిపాలిటీకి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.

## స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై ఆరోపణలు సరికాదు

**-ఆధారాలు ఉంటే అధికారులకు, న్యాయస్థానానికి సమర్పించాలి.. టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి**

**వేంపల్లె సెప్టెంబరు 23 (కదిలించే వార్త):**



స్పోర్ట్స్ కోటా ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సరికాదని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. కష్టపడి చదివి, నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియలో పాల్గొని ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను రాజకీయ వివాదాల్లోకి లాగడం బాధాకరమని పేర్కొన్నారు. విజయవాడలో వైసీపీ నేతలు నిర్వహిస్తున్న ఆందోళనలు, నిరసనలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఎవరైనా భావిస్తే, అందుకు సంబంధించిన నిర్దిష్ట ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా విచారణ జరిపించుకోవచ్చన్నారు.ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం వల్ల ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల భవిష్యత్తు, సామాజిక గౌరవా నికి నష్టం కలిగే అవకాశం ఉందని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నియామకాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై రాజకీయ ఆరోపణలు చేయకుండా, వాస్తవాలు మరియు ఆధారాల ఆధారంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## ఈ నెల 30లోపు పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి

**-సబ్ రిజిస్ట్రార్‌కు స్పష్టమైన ఆదేశాలు.. బీటెక్ రవిలి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23**



పులివెందులలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పులివెందుల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో సబ్-రిజిస్ట్రార్ ని కలవడం జరిగింది. పేదలకు కేటాయించిన డి.కె.టి. మరియు ప్రభుత్వ ఇళ్లను పక్కాగా రిజిస్ట్రేషన్ చేయించి, వారికి పూర్తి హక్కులు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ రోజు సబ్-రిజిస్ట్రార్‌ను కలిసి మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల నుంచి రిజిస్ట్రేషన్‌కు కావలసిన పత్రాల గురించి చర్చించారు. కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టకుండా ఈ నెల 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, దానికి కావలసిన పత్రాలను రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖలు ఇచ్చేలా ఆదేశించామని తెలిపారు. ఎలాంటి తప్పులు, అలసత్వం లేకుండా కచ్చితంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, పేద ప్రజలకు పట్టాలు అందేలా డి.కె.టి. లబ్ధిదారులకు పట్టాదారులుగా రిజిస్ట్రేషన్ చేయించేలా కృషి చేయాలని సబ్-రిజిస్ట్రార్ ని బీటెక్ రవి ఆదేశించారు.

## ఘనముగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నజీముద్దీన్ జన్మదిన వేడుకలు.




**కడప సెప్టెంబర్ 23 కదిలించే వార్త**

ప్రముఖ దంత వైద్యులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సంఘం నజీముద్దీన్ జన్మదిన వేడుకలు బుధవారం కడప నగరం తన కార్యాలయంలో ఘనంగా జరిగినవి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనారు. ముందుగా రక్తదాన శిబిరమును ప్రారంభించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జన్మదిన వేడుకలు కేవలం కేక్ కటింగ్ కె పరిమితం కాకుండా ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాదాయకమని రక్తదానం ఒకరికి ప్రాణదానం అని ఆయన అన్నారు. రాబోవు రోజులలో కూడా డాక్టర్ నజీముద్దీన్ ఇలాంటి మరెన్నో కార్యక్రమం చేపట్టాలని ప్రజల మన్నలను పొందాలని ఆయన కోరారు. రక్తదాతలకు శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ నజీముద్దీన్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ కార్పొరేటర్లు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనగలూరు ఆదర్శ పాఠశాల ఘటనపై విచారణ జరపాలి

**-విద్యార్థుల భద్రతకు చర్యలు చేపట్టాలి:**

**-ఆర్ఎస్ యు డిమాండ్**



**కడప సెప్టెంబర్ 23 కదిలించే వార్త**

పెనగలూరు ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆర్ ఎస్ యు డిమాండ్ చేసింది. ఈ మేరకు కడప ఆర్జేడీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆర్ ఎస్ యు ఉమ్మడి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ.. 8వ తరగతి విద్యార్థి ధర్మతేజపై దాడి ఘటనపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. గాయపడిన విద్యార్థులకు వైద్య సహాయం, కౌన్సెలింగ్ అందించాలని, పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ పెంచడంతో పాటు అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ దీర్ఘకాలిక సెలవులో ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పరిపాలనా ఏర్పాట్లపైనా విచారణ జరపాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు జశ్వంత్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30లోపు పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి

**-సబ్ రిజిస్ట్రార్‌కు స్పష్టమైన ఆదేశాలు.. బీటెక్ రవి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 23**



పులివెందులలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పులివెందుల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో సబ్-రిజిస్ట్రార్ ని కలవడం జరిగింది. పేదలకు కేటాయించిన డి.కె.టి. మరియు ప్రభుత్వ ఇళ్లను పక్కాగా రిజిస్ట్రేషన్ చేయించి, వారికి పూర్తి హక్కులు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ రోజు సబ్-రిజిస్ట్రార్‌ను కలిసి మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల నుంచి రిజిస్ట్రేషన్‌కు కావలసిన పత్రాల గురించి చర్చించారు. కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టకుండా ఈ నెల 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, దానికి కావలసిన పత్రాలను రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖలు ఇచ్చేలా ఆదేశించామని తెలిపారు. ఎలాంటి తప్పులు, అలసత్వం లేకుండా కచ్చితంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, పేద ప్రజలకు పట్టాలు అందేలా డి.కె.టి. లబ్ధిదారులకు పట్టాదారులుగా రిజిస్ట్రేషన్ చేయించేలా కృషి చేయాలని సబ్-రిజిస్ట్రార్ ని బీటెక్ రవి ఆదేశించారు

# చెత్త వేయకు.. రోగాన్ని కోరగా తెచ్చుకోకు!

**-ఎంపీడీవో రామచంద్రారెడ్డి**

**బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబరు 23**



పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖలు, సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా చొరవ చూపినప్పుడే పరిపూర్ణ స్వచ్ఛత సాధ్యమవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బ్రహ్మంగారిమఠం మండలంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవ', 'స్వచ్ఛ పదం' కార్యక్రమాల్లో ఎంపీడీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లోని ప్రజలంతా తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.

**-పలు అంశాలపై అవగాహన**

ఈ సందర్భంగా శానిటేషన్, తాగునీటి వనరుల పరిశుభ్రత, తడి చెత్త - పొడి చెత్త వేరు చేయడం, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించడం వంటి కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు.. చెట్లను పెంచుదాం-కాలుష్యాన్ని నివారిద్దాం" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఎంపీడీవో ఉద్ఘాటించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 'స్వచ్ఛతా హి సేవ', 'స్వచ్ఛ పదం' కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్. ఏఈ వెంకటేష్, పంచాయతీ అభివృద్ధి అధికారులు, మండల పరిషత్, ఆర్‌డబ్ల్యూఎస్ మరియు సచివాలయ ఉద్యోగులు, సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భక్తి భావంతో అన్నప్రసాద చేపట్టిన అభయ హస్త గోవింద సేవ మండలి అధ్యక్షుడు చంద్రమౌళి

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 సెప్టెంబర్**



తిరుపతిలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అభయ హస్త గోవింద సేవ మండలి ఆధ్వర్యంలో తొమ్మిదో రోజు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఉదయం 6:30 గంటలకు శ్రీ బాలాజీ బస్టాండ్‌లో ప్రైవేట్ బస్సులు నిలిపే ప్రదేశంలో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమంలో వందలాది మంది భక్తులకు ప్రేమతో అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్షులు ప్రవచనకర్త పీ. చంద్రమౌళి మాట్లాడుతూ, "భక్తుల ఆశీర్వాదమే భగవంతుని ఆశీర్వాదం. సంపాదించిన ధనానికి శుద్ధి దానం చేయడంలోనే ఉంది. ప్రతి మనిషిలో ఈశ్వరుడు, శ్రీ వేంకటేశ్వరుడు జ్యోతి స్వరూపంగా కొలువై ఉంటాడు. ఆకలితో ఉన్న ఏ ప్రాణికి ఆహారం అందించినా అది సాక్షాత్తు పరమేశ్వరునికే సమర్పించినట్లే" అని పేర్కొన్నారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం, అభయ హస్త గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి, సభ్యులు హేమాంభరధరరావు, ప్రభాకర్ శెట్టి, రవి, విజయశేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ రెడ్డి, జగన్నాథం, అన్నపూర్ణమ్మ, పద్మావతి, సరిత, సుబ్బారెడ్డి, రమేష్, రాజశేఖర్, మధుసూదన్, నారాయణ రెడ్డి, తంగరాజు, సుబ్బాయమ్మ, గజేంద్ర, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడి ఆకాశయానం నుంచి వికసిత్ భారత్ దిశగా ఉడాన్

**-ప్రాంతీయ విమాన కనెక్టివిటీకి కొత్త ఊపిరి.. 100 విమానాశ్రయాలు, 200 హెలిప్యాడ్లకు ప్రణాళిక**

**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె సెప్టెంబరు 23 (కదిలించే వార్త):**




సామాన్యుడికి విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రారంభించిన 'ఉడాన్--ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్' పథకం ప్రాంతీయ విమాన కనెక్టివిటీలో మార్పు తీసుకొచ్చిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. చిన్న నగరాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలను ప్రధాన నగరాలతో అనుసంధానించడంలో ఉడాన్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ఉడాన్ పథకం ద్వారా 95 విమానాశ్రయాలు, హెలిపోర్టులు, వాటర్ ఏరోడ్రోమ్‌లను అనుసంధానిస్తూ వందలాది ప్రాంతీయ మార్గాల్లో విమాన సర్వీసులు కొనసాగుతున్నాయని చెప్పారు. 2026 జూలైలో వెల్లడైన గణాంకాల ప్రకారం 3.58 లక్షలకు పైగా విమాన సర్వీసులు నడిచాయని, 1.68 కోట్లకు పైగా ప్రయాణికులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారని వివరించారు.ప్రాంతీయ విమాన సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర మంత్రివర్గం మోడిఫైడ్ ఉడాన్ పథకానికి ఆమోదం తెలిపిందని హరిప్రసాద్ పేర్కొన్నారు. 2026--27 నుంచి 2035--36 వరకు పదేళ్ల కాలానికి రూ.28,840 కోట్ల వ్యయంతో పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 100 కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి రూ.12,159 కోట్లు, ప్రాంతీయ ఏరోడ్రోమ్‌ల నిర్వహణకు రూ.2,577 కోట్లు, 200 ఆధునిక హెలిప్యాడ్లకు రూ.3,661 కోట్లు, ప్రాంతీయ విమాన సర్వీసులకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్)గా రూ.10,043 కోట్లు కేటాయించనున్నట్లు వివరించారు.2014లో దేశంలో 74 ఆపరేషనల్ విమానాశ్రయాలు ఉండగా, 2026 నాటికి ఆ సంఖ్య 165కు చేరిందని హరిప్రసాద్ తెలిపారు. ప్రాంతీయ విమాన కనెక్టివిటీ విస్తరణతో పర్యాటకం, వాణిజ్యం, వైద్య సేవలు, అత్యవసర రవాణా, పెట్టుబడులు తదితర రంగాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు.మారుమూల, కొండ ప్రాంతాలు, దీవులు, అభివృద్ధి చెందాల్సిన ప్రాంతాల్లో 200 ఆధునిక హెలిప్యాడ్ల ఏర్పాటుతో అత్యవసర వైద్యం, విపత్తుల సమయంలో రవాణా, చివరి మైలు కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు."ఉడాన్ అంటే కేవలం విమానం ఎగరడం కాదు.. మారుమూల ప్రాంతాల ప్రజల ఆశలు ఎగరడం. విమానాశ్రయం నిర్మించడం మాత్రమే కాకుండా అభివృద్ధిని ప్రతి ప్రాంతానికి తీసుకెళ్లే కనెక్టివిటీని పెంచడం ఉడాన్ లక్ష్యం. సామాన్యుడికీ విమాన ప్రయాణం అందుబాటులో ఉండాలనే దిశగా దేశం ముందుకు సాగుతోంది" అని హరిప్రసాద్ అన్నారు.మోడిఫైడ్ ఉడాన్‌తో వచ్చే దశాబ్దంలో ప్రాంతీయ విమాన నెట్‌వర్క్ మరింత విస్తరించే అవకాశం ఉందని, వికసిత్ భారత్--2047 లక్ష్యంలో మౌలిక వసతుల విస్తరణకు ఇది కీలక అడుగని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండలశాఖ అధ్యక్షులు రంగారెడ్డి, దశరథ, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

**-కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వంగా మారింది**

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలి: డా. తులసిరెడ్డి**

**వేంపల్లె సెప్టెంబరు 23 (కదిలించే వార్త):**



రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వంగా మారిందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. బుధవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.గత ఏడాది కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. కిలో బియ్యం రూ.60 నుంచి రూ.69కు, కందిపప్పు రూ.116 నుంచి రూ.135కు, వేరుశనగ నూనె లీటరు రూ.160 నుంచి రూ.185కు, పామాయిల్ రూ.130 నుంచి రూ.155కు పెరిగాయని తెలిపారు. ఉల్లి ధర కిలో రూ.26 నుంచి రూ.64కు, ఎండుమిర్చి రూ.182 నుంచి రూ.297కు, చక్కెర రూ.40 నుంచి రూ.70కు చేరిందన్నారు. కాయగూరల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో సామాన్యులు, గృహిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు."ఏమి కొనేటట్టు లేదు.. ఏమి తినేటట్టు లేదు" అనే పరిస్థితి నెలకొందని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో జేబులో డబ్బులు పెట్టుకుని సంతకు వెళ్లి సంచిలో సరుకులు తెచ్చుకునేవారని, ప్రస్తుతం సంచిలో డబ్బులు పెట్టుకుని వెళ్లి జేబులో సరుకులు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పాటు ఎరువుల ధరలు కూడా పెరిగాయని ఆయన అన్నారు. 50 కిలోల ఎరువుల బస్తాపై సుమారు రూ.500 వరకు ధర పెరిగిందని తెలిపారు. ఒకవైపు రైతులకు గిట్టుబాటు ధరలు లభించక ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు వినియోగదారులకు సరుకులు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడిందన్నారు.అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, దళారుల దోపిడీతో పాటు ప్రభుత్వ నిర్లక్ష్యం, వైఫల్యమే ధరల పెరుగుదలకు కారణమని తులసిరెడ్డి ఆరోపించారు. ప్రజలకు 'అచ్చే దిన్' బదులు కష్టాలు ఎదురవుతున్నాయని, 'స్వర్ణాంధ్ర' మాట దేవుడెరుగు.. రాష్ట్రం దుఃఖాంధ్రగా మారుతోందని వ్యాఖ్యానించారు.చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తులసిరెడ్డి కోరారు. ధరలను నియంత్రించి సామాన్యులపై భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీల అభ్యర్థులను ఓడించి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్‌గౌడ్, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెం విజయ్‌భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలి కమిషనర్ ఎం. జయకృష్ణ.

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 23 సెప్టెంబర్**



తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధులను అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధుల నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ జయకృష్ణ అధ్యక్షతన ఆర్వో, ఏఆర్వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆర్వో, ఏఆర్వోల నియామకానికి ఆమోదం తెలిపిందన్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమైనదని తెలిపారు. ఆర్వో, ఏఆర్వోల పనితీరుపైనే ఎన్నికల విశ్వసనీయత ఆధారపడి ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారులు అందరికీ తగిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సీనియర్ అధికారులు తమ కింద పనిచేసే సిబ్బందికి సరైన మార్గదర్శకత్వం చేయాలని తెలిపారు. మొదటి విడతగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తాజా సూచనలతో అప్ డేట్ గా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, ఉప కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, ఏసిపి మూర్తి మరియు వివిధ విభాగాల అధికారులు ఆర్వోలు పాల్గొన్నారు

# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం భక్తజన సందోహంతో పులకించిన శ్రీవారి పుష్కరిణి





**తిరుమల కదిలించే వార్త 23 సెప్టెంబర్**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ముగింపుగా చివరి రోజున ఉదయం శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం (అవభృథం) అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

**-శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం**

అంతకుముందు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. అనంతరం ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య శ్రీ భూవరాహస్వామివారి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్రచామరాది రాజోపచారాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణల ద్వారా అభిషేకం చేశారు.

**-వేద మంత్ర ఘోషతో ఆధ్యాత్మిక పరిమళం**

ఈ సందర్భంగా టీటీడీ వేదపారాయణదారులు ఉపనిషత్తు, దశశాంతి, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర మంత్రాలను ఘనంగా పారాయణం చేశారు. అభిషేకానంతరం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి దివ్య ప్రబంధ పాశురాలను పఠించారు. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో నిర్వహించిన సమస్త సేవలు బ్రహ్మోత్సవాలు ఒక యజ్ఞస్వరూపం కాగా, యజ్ఞాంతంలో నిర్వహించే అవభృథస్నానం ద్వారా ఉత్సవ నిర్వహణలో జరిగిన లోపదోషాలు తొలగి, సంపూర్ణ ఫలితాలు చేకూరుతాయని ఆగమ సంప్రదాయం. సుదర్శన చక్ర స్పర్శతో పుష్కరిణి జలాలు మరింత పావనమయ్యాయని విశ్వసిస్తూ, అదే సమయంలో వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. చక్రస్నానాన్ని దర్శించిన, నిర్వహించిన, సహకరించిన భక్తులందరికీ బ్రహ్మోత్సవ యజ్ఞఫలం లభించాలని శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు డా. ఎ. శరత్ ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టీటీడీ సీఈ మనోహరం, ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, శ్రీవారి సేవకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రీసర్వే, పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ, పి జి ఆర్ ఎస్, హౌసింగ్ పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 23 సెప్టెంబర్**

తిరుపతి జిల్లాలో రీ సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, రీ సర్వే విధులకు వి ఆర్ ఓ లు విలేజ్ సెక్రెటరీ లతో కలసి హాజరు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి రీసర్వే, పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ, పి జి ఆర్ ఎస్, హౌసింగ్ పురోగతి పై ఆర్డిఓ లు, తహశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 18 తేదీలలో మంగళగిరి సిసిఎల్ఏ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్యక్షతన రెవెన్యూ, రీ సర్వే అంశాల పై జాయింట్ కలెక్టర్లకు, ఆర్ డి ఓ లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులకు వర్క్ షాప్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారన్నారు. రీసర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, రీసర్వే కార్యకలాపాల వి ఆర్ ఓ లు విలేజ్ సెక్రెటరీ లతో కలసి హాజరు కావాలని తెలిపారు. 60 శాతం పనిదినాలను క్షేత్ర పర్యటనలకు కేటాయించాలన్నారు. రీ సర్వే పూర్తి చేయడం ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డులకు సంబంధించిన ప్రధాన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి సంబంధించి రీ సర్వే ప్రక్రియతో అనుసంధానం చేసుకుని కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. జనవరి సైకిల్ నుండి ఆగస్టు సైకిల్ వరకు పంపిణీ చేయని అన్ని పాస్ పుస్తకాలను 2026 నవంబర్ చివరి నాటికి పంపిణీ చేయాల్సి ఉందని వి ఆర్ ఓ లు స్వయంగా పట్టాదారులను సంప్రదించి ఆ దిశగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పిజిఆర్ఎస్ అర్జీలను ప్రతి రోజూ పర్యవేక్షించాలన్నారు. స్పీకింగ్ ఆర్డర్లలో అవసరమైన గ్రీవెన్స్ పిటిషన్లను ధృవీకరించడం ద్వారా ఆర్డీఓలు తహసీల్దార్లకు మార్గదర్శనం చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితులను తహసీల్దార్లు, వి ఆర్ ఓ లు, విలేజ్ సెక్రెటరీ లు పాటించేలా ఆర్ డి ఓ లు నిర్ధారించుకోవాలన్నారు. ఎస్ ఎల్ ఏ గడువు దాటిన పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులను ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. 20 సంవత్సరాల తర్వాత ఫ్రీహోల్డ్‌గా మార్చబడిన అసైన్డ్ భూములను పట్టా భూములతో సమానంగా పరిగణించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 సాధనలో భాగంగా స్వల్పకాలిక లక్ష్యాలతో అర్హులైన కుటుంబాలన్నింటికీ డిసెంబర్ 2027 నాటికి గృహ స్థలాలను జారీ చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 15 లోపు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తిగా



పరిశీలించాలని, ఇప్పటికే ఉన్న లేఅవుట్‌లలోని ఖాళీ ప్లాట్లను పరిశీలిచాలన్నారు. ఖాళీ ప్లాట్లు అందుబాటులో లేని చోట అక్టోబర్ 31వ తేదీ లోపు అర్హులైన లబ్ధిదారుల కోసం భూమిని గుర్తించాలన్నారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న భూమిని అర్హులకు కేటాయించాలన్నారు. గ్రామాల వారీగా భూమి అవసరం మరియు బడ్జెట్ ప్రతిపాదనలను నవంబర్ 1 వ తేదీ లోపు సమర్పించాలన్నారు.

# వైభవంగా రమణయ్యపేట బాల వినాయకుడి నిమజ్జనం




**-9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు**
**-తీన్మార్ డప్పులు,నృత్యాలతో భారీ ఊరేగింపు**
**-ఏలేరు నది తీరంలో విగ్రహ నిమజ్జనం**
**-పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడి ఏర్పాటు**

**కిర్లంపూడి,సెప్టెంబర్ 23 (కదిలించే వార్త) :**

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రమణయ్యపేటలో దొడ్డి ముసలయ్య ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన బాల వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించిన అనంతరం బాల వినాయకుడిని గ్రామ పురవీధుల్లో తీన్మార్ డప్పులు,నృత్యాలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ఏలేరు నది తీరానికి చేరుకుని బాల వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాల వినాయకుడి కృపాకటాక్షాలతో పాటు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సత్తిబాబు, దొడ్డి శివాజీ, దొడ్డి శ్రీను, తుమ్మల సుబ్బు, కర్రి లోవబాబు, ఆళ్ల వెంకన్నబాబు, ఆదారి లోవబాబు, దాడి రమణబాబు, దాడి ప్రకాష్, దొడ్డి శివ, దొడ్డి ఏసుబాబు, మద్దాల శివ, రాపేటి రమేష్, దొడ్డి స్వామి, చిట్టినీడి ఏసుబాబు, సింగులూరి రాజు, సింగులూరి చిన్ని, ఈగల నాగేశ్వరరావు, ఇసరపు రాంబాబు, ఆదారి కార్తీక్, పెంటకోట సాయి, కర్రి వరబాబు, దొడ్డి పవన్, తుమ్మల శ్రీ చైతన్య అభిలాష్, దొడ్డి యస్వంత్‌తో పాటు బాల వినాయక యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ పదవీకాలం ముగిసినా ప్రజాసేవకు విరామం లేదు





**-ప్రజల నమ్మకమే నా ఐదేళ్ల పదవీకాలానికి అసలైన బలం**
**-ఒమ్మి బిందుమాధవి రఘురామ్**

**జగ్గంపేట సెప్టెంబర్ 23 (కదిలించే వార్త)**

జగ్గంపేట జడ్పీటీసీగా ఐదేళ్లపాటు ప్రజలకు సేవలందించిన ఒమ్మి బిందుమాధవి రఘురామ్ దంపతులను బుధవారం తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా పరిషత్ సాధారణ ఆత్మీయ సమావేశంలో ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్,జిల్లా పరిషత్ సీఈఓ చేతుల మీదుగా ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఒమ్మి బిందుమాధవి రఘురామ్ మాట్లాడుతూ, "ప్రజలు నాపై నమ్మకం పెట్టుకుని జడ్పీటీసీగా గెలిపించిన రోజు నుంచి, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ప్రధాన లక్ష్యంగా పనిచేశాను. ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు ఎలా ఉపయోగపడాలి? వారి సమస్యలను ఎలా పరిష్కరించాలి? అనే ఆలోచన తప్ప నాకు మరో ఎజెండా లేదు" అని అన్నారు. జగ్గంపేట మండలంలోని ప్రజా అవసరాలు, సమస్యలను జిల్లా పరిషత్ సమావేశాల్లోనూ, జగ్గంపేట మండల పరిషత్ సమావేశాల్లోనూ పదేపదే ప్రస్తావించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అనేక సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. ప్రతి సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రజల తరపున మాట్లాడటం నా బాధ్యతగా భావించాను. నేను చేసిన పనుల్లో నాకు లభించిన గొప్ప గుర్తింపు పదవి కాదు... ప్రజల నమ్మకం. జడ్పీలో ఎక్కువ ప్రజా సమస్యలను ప్రస్తావించిన జడ్పీటీసీగా నాకు వచ్చిన గుర్తింపు నాకు ఎంతో సంతృప్తినిచ్చింది" అని బిందుమాధవి అన్నారు. తనకు రాజకీయాలు కొత్త అయినప్పటికీ, తన భర్త ఒమ్మి రఘురామ్ఇచ్చిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, సహకారం వల్ల ప్రజలకు మరింత చేరువగా పనిచేయగలిగానని ఆమె తెలిపారు. నాకు రాజకీయ అనుభవం తక్కువైనా, నా భర్త రఘురామ్ నన్ను నిరంతరం ప్రోత్సహించారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటిని సంబంధిత వేదికలపై ప్రస్తావించడం, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం నేర్పించారు. నాకు మంచి జడ్పీటీసీగా పేరు రావడంలో ఆయన సహకారం ఎంతో ఉంది"అని పేర్కొన్నారు. తన మామ స్వర్గీయ ఒమ్మి నూకరాజు ఆశయం జడ్పీటీసీ కావడమేనని, అయితే ఆయన జడ్పీటీసీ ఫలితాలు వెలువడకముందే కరోనా సమయంలో మృతి చెందడం తనకు జీవితాంతం బాధగా మిగిలిపోయిందని బిందుమాధవి భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. మామ కలను నెరవేర్చే అవకాశం నాకు రావడం ఒక బాధ్యతగా భావించాను. ఆయన ఆశయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజల పక్షాన నిలబడి పనిచేశాను. జగ్గంపేట స్మశాన వాటిక అభివృద్ధి, మండలంలో జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు నా పదవీకాలంలో నాకు ఎంతో సంతృప్తినిచ్చాయి" అని తెలిపారు. ఇంకా పరిష్కరించాల్సిన అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, జడ్పీటీసీ పదవి ముగిసినా వాటిపై తన పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు. పదవికి మాత్రమే గడువు ఉంటుంది... ప్రజాసేవకు గడువు ఉండదు. జడ్పీటీసీగా నా బాధ్యత ముగిసినా, ప్రజల పట్ల నా బాధ్యత ఎప్పటికీ ముగియదు. ఇకపై కూడా పదవి లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా భర్త రఘురామ్ సహకారంతో నా వంతు కృషి చేస్తాను" అని బిందుమాధవి అన్నారు. జడ్పీటీసీ గా అవకాశం కల్పించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అప్పటి ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డికి, తన ఐదేళ్ల పదవీకాలంలో సహకరించిన జిల్లా పరిషత్ చైర్మన్, సీఈఓ, అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, జగ్గంపేట మండల ప్రజలు, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు నాకు ఇచ్చిన ఐదేళ్ల అవకాశం ఒక పదవి మాత్రమే కాదు... అది ఒక బాధ్యత. ఆ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాననే సంతృప్తితో ఈ పదవీకాలానికి వీడ్కోలు పలుకుతున్నాను. ప్రజల కోసం ప్రారంభించిన సేవా ప్రయాణం మాత్రం ఇక్కడితో ఆగదు. ప్రజల సమస్య ఉన్నచోట, ప్రజల పిలుపు ఉన్నచోట నేను ఎల్లప్పుడూ ఉంటాను" అని ఒమ్మి బిందుమాధవి రఘురామ్ అన్నారు. సన్మానం అందుకున్న రఘురామ్ దంపతులను పలువురు అభినందించారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి - కమిషనర్ ఎం.జయకృష్ణ.

**-హెల్ప్ లైన్ నంబర్లు. 0877-2256766, 9000822909**

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 23 సెప్టెంబర్**



తిరుపతి నగరపాలక సంస్థ వర్షాల నేపథ్యంలో నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఆదేశించారు. వర్షాల వలన నగరంలో ప్రజలకు ఇబ్బందులు వస్తే హెల్ప్ లైన్ నంబర్లు. 0877-2256766, 9000822909 సంప్రదించాలని తెలిపారు. నగరంలోని అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు పంపింగ్ చేయాలని సూచించారు. మ్యాన్ హోల్స్ వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. . వర్షాల కారణంగా ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, కాలువల్లో వర్షపు నీటితో పాటు వచ్చిన చెత్త, మట్టిని తొలగించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. నగరపాలక సంస్థలో 24 గంటలు కంట్రోల్ రూం పనిచేయాలని, వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా హెల్ప్ లైన్ నంబర్లు 0877-2256766, 9000822909కి సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

# పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయనిధి-ఎమ్మెల్యే సత్యప్రభ

**-రూ.8.10 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 23 (కదిలించే వార్త) :**

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తెలిపారు. ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ప్రత్తిపాడు,ఏలేశ్వరం మండలాలకు చెందిన పలు కుటుంబాలకు మొత్తం రూ. 8,10,478 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అందజేశారు. వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాను కల్పిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీబీఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,ఏలేశ్వరం మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ఏలేశ్వరం మండల నాయకులు ధనేకుల వీరభద్రం,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,సూతి బూరయ్య,పసల సూరిబాబు,బుద్ద సూర్యప్రకాష్,సూతి ప్రభాకర్, చింతలపాటి బుజ్జి రాజు,రుచి రమేష్,ప్రత్తిపాడు మండల నాయకులు మంతెన వెంకటరమణ, అడ్డాల త్రిమూర్తులు,సుంకర సోమరాజు,కొప్పన నాని,రామిశెట్టి మునసిబు, సత్యంశెట్టి సీతబాబు,యర్రాబత్తుల గోవింద్ నాయుడు,దాకారపు కృష్ణ,బొల్లు కొండబాబు,వెలుగుల నాని,లబ్దిదారులు పాల్గొన్నారు.

# తుఫాన్ సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి-ఏవో సుధా మాధురి

**-తుఫాన్ ప్రభావంతో పంట నీట మునిగితే వెంటనే నీటిని బయటకు తరలించాలి**
**-వరి పంటలో తెగుళ్ల నివారణకు వ్యవసాయ శాఖ సూచనలు**




**కిర్లంపూడి,సెప్టెంబర్ 23 (కదిలించే వార్త) :**

కిర్లంపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖాధికారిణి నాగం సుధా మాధురి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వరి పంట పిలకలు తొడిగే దశలో ఉందని,తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో పంట నీట మునిగే పరిస్థితి ఏర్పడితే రైతులు వెంటనే వర్షపు నీరు బయటకు వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే మోటార్లను ఉపయోగించి పొలాల్లోని నీటిని బయటకు తోడి పంటను రక్షించుకోవాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గిన అనంతరం వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపిస్తే ప్లాంటోమైసిన్ 100 గ్రాములు, కాపర్ ఆక్సీక్లోరైడ్ 400 మి.లీ. మందులను ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ సీతారామమూర్తి,మణికంఠ,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభ కు ఆహ్వానం

**-కార్యక్రమ వివరాలను వివరించిన రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు**

**ప్రత్తిపాడు,సెప్టెంబర్ 23 (కదిలించే వార్త) :**



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను వైద్యాధికారులు ఆహ్వానించారు. పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో బుధవారం రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఉషశ్రీ, ప్రత్తిపాడు హెల్త్ అసిస్టెంట్ ఎంపీహెచ్ఏ (ఎం) అప్పారావు ఎమ్మెల్యేను కలిసి సెప్టెంబరు 25న నిర్వహించనున్న కార్యక్రమ వివరాలను తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుంచి 19 ఏళ్ల వయసు పిల్లలకు ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఒకటి నుంచి రెండేళ్ల వయసు పిల్లలకు అర మాత్రను ఒక గ్లాసు నీటిలో కలిపి ఇవ్వనున్నట్లు, రెండేళ్ల నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున అందించనున్నట్లు వివరించారు. సెప్టెంబరు 25న మాత్రలు తీసుకోలేని పిల్లలకు అక్టోబరు 5న మాప్‌అప్ రౌండ్‌లో భాగంగా మాత్రలను పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

## ఉపాధ్యాయుల జోలికొస్తే మా కార్యకర్తల తరిమి తరిమి కొడతారు

-వైసిపికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక

-ఉపాధ్యాయులపై వైసిపి గుండాల భౌతిక దాడి అత్యంత దుర్మార్గం

-అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా హింస, దాడులే వైసిపి నైజమన్న దగ్గుపాటి

-దాడి చేసిన వైసీపీ గూండాలు తగిన మూల్యం చెల్లించుకుంటారన్న దగ్గుపాటి




**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 23 :**

వైసీపీ గుండాలు ఉపాధ్యాయుల జోలికి వస్తే తెలుగుదేశం కార్యకర్తలే మిమ్మల్ని తరిమి తరిమి కొడతారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైసీపీ గుండాలు భౌతిక దాడికి దిగడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా హింస, దౌర్జన్యాలు, దాడులే వైసీపీ నైజమని శాంతియుతంగా ఉండే ఉపాధ్యాయులపై దాడులు చేయడం ద్వారా వైసీపీ విద్రోహ, ఫ్యాక్షన్ సంస్కృతిని, తాము ఒక గొడ్డలి పార్టీ అనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు మళ్లీ నిరూపించుకున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెగా డీఎస్సీ నియామకాలను చేపట్టిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. నిరుద్యోగ యువత కలలను నిజం చేస్తూ, అత్యంత వేగంగా, పారదర్శకంగా, ఎక్కడా అవినీతికి తావులేకుండా ఈ డీఎస్సీ ప్రక్రియను నిర్వహించడం జరిగిందని కొనియాడారు. డీఎస్సీ ద్వారా కష్టపడి ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉదయం లేచింది మొదలు నిరుద్యోగుల భవిష్యత్తు కోసం మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, చూసి ఓర్వలేక వైసీపీ నేతలు రచ్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హతలు, సర్టిఫికెట్ల ప్రక్రియపై ఎవరికైనా ఏవైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో అధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ, రోడ్లపై పడి దాడులు చేస్తూ ఉపాధ్యాయుల జీవితాలతో ఆటలాడుతారా అని నిలదీశారు. గత వైసీపీ ఐదేళ్ల తుగ్లక్ పాలనలో ఉపాధ్యాయులను నడిరోడ్డుపై నిలబెట్టి హింసించిన చరిత్ర ఆ పార్టీదని ఎమ్మెల్యే దగ్గుపాటి దుయ్యబట్టారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై దాడులు చేయించే స్థాయికి దిగజారడం సిగ్గుచేటన్నారు. విజయవాడ శాప్ కార్యాలయం వద్ద జరిగిన దాడి ఘటన కేవలం ఉపాధ్యాయులపై జరిగిన దాడి కాదని, ఇది కూటమి ప్రభుత్వ శాంతిభద్రతలను క్షీణింపజేసేందుకు వైసీపీ చేసిన పెద్ద కుట్ర అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో అశాంతిని, రౌడీయిజాన్ని ప్రభుత్వం ఎంతమాత్రం సహించదని.. దాడికి పాల్పడిన వైసీపీ గుండాలను వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.

# ఉత్తమ కార్యకర్తగా మంగళ చిరంజీవికి గుర్తింపు





**రాప్తాడు, కదిలించే వార్త, సెప్టెంబర్ 23 :**

రాప్తాడు: ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ రాప్తాడు మండల కేంద్రంలో నిర్వహించిన పర్యటనలో భాగంగా, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర విగ్రహాలను ఆవిష్కరించారు.దఅనంతరం తెలుగుదేశం పార్టీ నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో పాపంపేట పంచాయతీకి చెందిన మంగళ చిరంజీవిని ఉత్తమ కార్యకర్తగా గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. టీడీపీ చేపట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" 2023--24 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఇటీవల నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నందుకు ఈ గుర్తింపు ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంగళ చిరంజీవి చూపిన చొరవ, అంకితభావాన్ని గుర్తించి ప్రశంసా పత్రం అందించినట్లు నాయకత్వం పేర్కొంది.

# పెదరావూరులో ఉచిత వైద్య శిబిరం

**తెనాలి,సెప్టెంబర్ 23 (కదిలించే వార్త)**




ఫ్రూట్ మినిస్ట్రీస్ వారి కడవరికాల సందేశం (ఆధ్యాత్మిక మాసపత్రిక) 27వ వార్షికోత్సవం సందర్భంగా 25వ తారీకు శుక్రవారం పెదరావూరు (చిన్న పల్లె), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఫ్రూట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ ప్రశాంతరాజు తుమ్మల. మీడియాకు తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సాధారణమైన అన్ని పరీక్షలతో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ జరుగుతుందని, అనుభవం కలిగిన డాక్టర్లచే ఉచితంగా పరీక్షలు నిర్వహించబడునని తెలియజేశారు. ఈ అవకాశాన్ని పెదరావూరు, జగ్గడిగుంటపాలెం గ్రామాల పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

# జ్యోతుల నెహ్రూ చిత్రపటానికి రైతుల పాలాభిషేకం





-రూ. 3.80 కోట్లతో 4 వేల ఎకరాలకు సాగునీరు

-కరువులో వరమైన జ్యోతుల పాపారావు సాగునీటి పథకం

**జగ్గంపేట సెప్టెంబర్ 23 (కదిలించే వార్త) :**

జగ్గంపేట మండలం గుర్రంపాలెం, గొల్లలగుంట గ్రామాల రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో సూపర్ ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండటంతో పంటలు పండించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.రైతుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెంటనే స్పందించి, రూ. 3 కోట్ల 80 లక్షలతో సుమారు 4 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే జ్యోతుల పాపారావు సాగునీటి పథకం - మామిడాడ కార్యక్రమాన్ని చేపట్టి శరవేగంగా పనులు పూర్తి చేయించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కాలువల ద్వారా నీటిని తీసుకువచ్చి చెరువుల్లో నింపి రైతులకు, పశుపక్షాదులకు నీళ్ల అందించిన భగీరథుడు అని అన్నారు.ముఖ్యంగా గొల్లలగుంట దొర చెరువులో ఈ సంవత్సరం వర్షపాతం లేకపోవడంతో పశువులు తాగడానికి కూడా నీరు లేని పరిస్థితి నెలకొందని, ఎమ్మెల్యే చొరవతో నీటిని విడుదల చేయడం వల్ల చెరువు నిండటంతో తమకు ఊరట లభించిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అందుకే ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దొర చెరువు కమిటీ రైతులు పోంద్రు బాలనాగు, చిత్రపు బాబు, ములికి శివకుమార్, రాయుడు వీరబాబు, చింతాకుల ఈశ్వరరావు, గండికోట నాగరాజు, గొల్లవిల్లి రాంబాబు, కొప్పిశెట్టి సూరిబాబు, కలిదండి రాజశేఖర్, చింతాడ రాజు, తలారి వెంకటరమణ, ధనికొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి నైట్ వాలీబాల్ టోర్నమెంట్ విజేత ఏలేశ్వరం యేసు టీం





-విజేతలకు ట్రోఫీ, మొదటి బహుమతి 15000 /-

-రెండవ బహుమతి 10000 అందించిన తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి సెప్టెంబర్ 23 (కదిలించే వార్త):**

జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి మండలం, రామచంద్రపురం గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో యువసేన యూత్ నిర్వహించిన జిల్లాస్థాయి నైట్ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది.ఫైనల్ మ్యాచ్‌లో ఏలేశ్వరం యేసు టీం విజేతగా నిలిచింది.విజేత జట్టుకు రూ.15,000 ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీలను తుమ్మలపల్లి రమేష్ తన సొంత నిధులతో అందజేశారు.అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన దివాన్‌చెరువు టీంకు రూ.10,000 ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీలను కూడా తుమ్మలపల్లి రమేష్ తన సొంత నిధులతో అందజేశారు.యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తుమ్మలపల్లి రమేష్ ఈ టోర్నమెంట్‌కు తన సొంత నిధులతో ప్రైజ్ మనీ, ట్రోఫీలను అందించడం పట్ల క్రీడాకారులు, యువత హర్షం వ్యక్తం చేశారు.

# జగ్గంపేటలో విష్ణు సహస్రనామ నక్షత్రమాల 27 సార్లు పారాయణం





-300 మంది మహిళలతో మారుమోగిన ఆర్యవైశ్య కల్యాణ మండపం

-హాజరైన కొత్త కొండబాబు, సి ఐ తిరుపతిరావు, ఎమ్మార్వో రమేష్, ఎలక్ట్రికల్ ఈఈ వీరభద్రరావు

**జగ్గంపేట సెప్టెంబర్ 23 (కదిలించే వార్త):**





స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం ఉదయం 8 గంటల నుండి విష్ణు సహస్రనామ పారాయణం నక్షత్రమాల - 27 కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.భక్తిశ్రద్ధలతో, శ్రీ మహావిష్ణువు అనుగ్రహంతో 300 మంది మహిళలచే 27 సార్లు విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు.మొదలుపెట్టిన 300 మంది మహిళలు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చివరి వరకు 27 సార్లు పూర్తిగా పారాయణంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ( కొండబాబు ) హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, ఎమ్మార్వో జేవియర్ రమేష్, ఎలక్ట్రికల్ ఈఈ వీరభద్రరావు, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.వేద పండితులు, బ్రాహ్మణుల వేద మంత్రోచ్ఛారణ మధ్య కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో మానేపల్లి బంగార్రాజు, కంచర్ల బాబు, వి నాగసత్య, బొండా వీర సత్య, బోండా నూకబాబు, దారా శ్రీనివాస్, మానేపల్లి వీర్రాజు గుప్తా, మహిళా సంఘం సభ్యులు కొత్త మాధురి రత్న ఆండాళ్, బోండా విజయ, మతంశెట్టి లావణ్య,మానేపల్లి రజిని,స్వాతి, ఇందిరా, రమాదేవి తదితరులు హాజరై పారాయణం నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు తొలగిపోవాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 62డివిజన్లు, 4పంచాయతీల్లో విజయమే మన లక్ష్యం

-నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

-పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది

-పార్టీలో విభేదాలకు తావుండకూడదన్న ఎమ్మెల్యే

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 23 :**





రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 62 డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో బుధవారం నిర్వహించే నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఆలయ కమిటీ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ శ్రేణులకు అత్యంత స్పష్టమైన, బలమైన దిశానిర్దేశం చేశారు. పార్టీలో ఎక్కడా, ఏ స్థాయిలోనూ అంతర్గత విభేదాలు ఉండటానికి వీల్లేదన్నారు. ప్రతి డివిజన్, ప్రతి పంచాయతీలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, ఒకే తాటిపై నడవాలని సూచించారు. మనమంతా కలిసికట్టుగా, ఐక్యంగా ముందుకు సాగితేనే స్థానిక ఎన్నికల్లో వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్పగలమన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా, ఏ అర్ధరాత్రి సమస్య వచ్చినా మీకు అండగా ఉంటానన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని సూచించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ముందే గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్ఠానం సూచనలు, ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిచి వైసీపీకి బుద్ధి చెబుదామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకుడు బుగ్గయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, జిల్లా కమిటీ నాయకులు కృష్ణకుమార్, కంఠాదేవి, దబ్బర కుమారస్వామి నాయుడు, భూలక్ష్మీ, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపూటి రమణ, రాజారావు, సాకే లక్ష్మీనరసింహ, డిష్ నాగరాజు, కృష్ణం రఘు, కాయగూరల శ్రీధర్, చేపల హరి, పొట్లూరి కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల లక్ష్మీనరసింహులు, కొండన్న, బొమ్మినేని శివ, బెస్త పవన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్లు అమిలిమేని నరేంద్ర చౌదరి, పాలాది పద్మజ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజినెస్

### ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు.. మూడు రోజుల సమ్మె నేపథ్యంలో నిర్ణయం



వచ్చే ఆదివారం, సెప్టెంబర్ 27న దేశంలోని బ్యాంకులు పనిచేయనున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకులు ఆదివారం కూడా పని చేస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 28–30 వరకు మూడు రోజులపాటు బ్యాంకు సిబ్బంది సమ్మె చేయబోతున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించిన సంగతి తెలిసిందే. వరుసగా మూడు రోజులపాటు బ్యాంకులు పని చేయకపోవడం వల్ల వినియోగదారులకు ఇబ్బంది కలుగుతుందని, అందువల్ల ఆదివారం సెలవు రోజైనప్పటికీ బ్యాంకులు పనిచేసేలా నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ప్రజల బ్యాంకింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. బ్యాంకులు, ఏటీఎంలు సెప్టెంబర్ 27 వరకు పూర్తిస్థాయిలో పని చేయాలని ఇటీవల ఆర్బీఐ ఆదేశించింది. ఈ నెల 26 నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. అలాగే, 27వ తేదీ ఆదివారం సెలవు. ఆ తర్వాత 28, 29, 30.. ఇలా మూడు రోజులు సమ్మె. దీంతో వరుసగా ఐదు రోజులు సెలవులు రావడం వల్ల వినియోగదారులు ఇబ్బంది పడతారు. అందుకే..సెప్టెంబర్ 27, ఆదివారం బ్యాంకులు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ఆర్బీఐ కూడా ఆమోదం తెలిపింది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఆదివారం పని చేస్తాయి. సమ్మె వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివిధ బ్యాంకులు ముందుగానే వినియోగదారులకు సమాచారం అందిస్తున్నాయి. వినియోగదారులు కూడా ఈ సమ్మెకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

### షేర్లన్నీ అమ్మేసి.. పైన్ ల్యాబ్స్ నుంచి మాస్టర్‌కార్డ్ ఔట్




**న్యూఢిల్లీ:** గ్లోబల్ పేమెంట్స్ సొల్యూషన్స్ దిగ్గజం మాస్టర్‌కార్డ్ తాజాగా పైన్ ల్యాబ్స్ నుంచి పూర్తిగా వైదొలగింది. బీఎస్ఈ బ్లాక్ డీల్స్ వివరాల ప్రకారం షేరుకి రూ. 187.75 సగటు ధరలో 4.31 శాతం వాటాకు సమానమైన 4,97,24,182 షేర్లు విక్రయించింది. తద్వారా దాదాపు రూ. 934 కోట్లు అందుకుంది. అనుబంధ సంస్థ మాస్టర్‌కార్డ్ ఆసియా పసిఫిక్ పీటీఈ ద్వారా 13 డీల్స్ ద్వారా వాటాను అమ్మివేసింది. కొటక్ మహీంద్రా, ఎడిల్‌వీజ్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తదితర మ్యూచువల్ ఫండ్స్‌తోపాటు.. ఐసీఐసీఐ ప్రు డెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ వాటాలను కొనుగోలు చేశాయి. విదేశీ ఇన్వెస్టర్ సంస్థలు గోల్డ్‌మన్ శాక్స్, మోర్గాన్ స్టాన్లీ, సిటీగ్రూప్ గ్లోబల్ సింగపూర్, బీఎన్‌పీ పారిబాస్ అర్బిట్రేజ్, సొసైటీ

# ‘కాస్’ సవాళ్లకు సెబీ చెక్!

## క్యాష్ మార్కెట్ ముగింపు ధర డీలింక్

క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ రోజు నమోదవుతున్న సెటిల్‌మెంట్ ధరలు, ఇతర ససంబంధిత సమస్యలపై దృష్టి పెట్టింది. ఇందుకు ఈ నెల మొదట్లోనే కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. మార్కెట్ పార్టిసిపెంట్ల ఆందోళనలకు తెరదించే ప్రయత్నంలో భాగంగా పబ్లిక్ నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానించింది. తద్వారా ఎక్స్‌పైరీ రోజు సెటిల్‌మెంట్ ధరల ఇండెక్స్, సింగిల్ స్టాక్ డెరివేటివ్స్‌లో సవాళ్లకు చెక్ పెట్టే యోచనలో ఉంది. దీనిలో భాగంగా క్యాష్ మార్కెట్ ముగింపు ధరను ఎఫ్అండ్‌వో సెటిల్‌మెంట్ ధరలతో డీలింక్ చేయనుంది. అంతేకాకుండా ముగింపు వేలం(కాస్) సమయంలో లైవ్ ఇండికేటింగ్ ఇండెక్స్ విలువలను నిలిపివేయనుంది. ట్రేడర్లు 1 శాతానికి ఎగువన పెట్టే ఆర్డర్లను కొనసాగించేలా నిబంధనలను సవరించడం తదితరాలపై దృష్టిపెట్టినట్లు సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తాజాగా వివరించారు. నిర్మాణాత్మక మార్కెట్‌లో భాగంగా తీసుకువచ్చిన కాస్ సంస్కరణలో సవరణలు చేపట్టనున్నట్లు మోర్గాన్ ఇండియా 11వ సదస్సు సందర్భంగా వెల్లడించారు. సెటిల్‌మెంట్ ధర నిర్ధారణలో రెండు అవకాశాలను ప్రతిపాదిస్తున్నట్లు తెలియజేశారు. కంటిన్యుయస్ ట్రేడింగ్ సెషన్(సీటీఎస్)లో చివరి 30 నిమిషాలు, కాస్‌లో చివరి 10 నిమిషాల లావాదేవీలను వాల్యూమ్ వెయిటెడ్ సగటు ధర(వీడబ్ల్యూఏపీ), సెటిల్‌మెంట్ ధరతో మిక్స్ చేయడం(బ్లెండెడ్) వీటిలో ఒకటికాగా.. ఫిక్స్‌డ్ వెయిట్ పద్ధతిలోకాకుండా వాస్తవిక ట్రేడెడ్ విలువ ఆధారంగా మదింపు చేయనున్నారు. రెండో ఆప్షన్‌లో భాగంగా ప్రస్తుత సీటీఎస్




పరిమాణం వీడబ్ల్యూఏపీ మెథడాలజీని కొనసాగించనుంది. అయితే సీటీఎస్‌లో భాగంగా చివరి 30 నిమిషాల లావాదేవీలను మాత్రమే పరిగణిస్తారు.

## రిస్కుల్లో భారత ఆర్థిక వృద్ధి.. డీబీఎస్ బ్యాంక్ అంచనా

**న్యూఢిల్లీ:** భారత ఎకానమీ వృద్ధికి ద్రవ్యోల్బణం, లిక్విడిటీపరమైన రిస్కులు పొంచి ఉన్నాయని డీబీఎస్ బ్యాంక్ వెల్లడించింది. ఇంధనాల ధరలు అధిక స్థాయిలో కొనసాగుతుండటం, కఠినతర ఆర్థిక పరిస్థితులు మొదలైన అంశాల వల్ల కార్యకలాపాలపై ప్రభావం పడనుందని పేర్కొంది. దీనితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో వృద్ధి ఒక మోస్తరు స్థాయికే పరిమితం కావొచ్చని డీబీఎస్ బ్యాంక్ ఈడీ, సీనియర్ ఎకానమిస్ట్ రాధికా రావు విశ్లేషించారు. 2026 ఆర్థిక సంవత్సర వృద్ధి గణాంకాలను 7.8 శాతానికి సవరిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సర వృద్ధి సగటున 7.3 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. వస్తు, సేవల పన్నుల వసూళ్లు, ఈ––వే బిల్లులు, విద్యుత్ డిమాండ్, డిజిటల్ చెల్లింపులు పటిష్టంగా ఉన్నాయని..కాకపోతే ద్రవ్యోల్బణం కీలక రిస్న?కగా మారుతోందని చెప్పారు. వర్షపాతం సగటు స్థాయి కంటే తక్కువగా ఉండటం, ఎల్ నినో రిస్న?కలు పెరగడం వల్ల పంటల దిగుబడిపై ఒత్తిడి ఎక్కువగా ఉండొచ్చని రాధికా రావు వివరించారు.



# చెలరేగిన భారత బౌలర్లు.. 171 పరుగులకే ఆసీస్ ఆలౌట్

ఆస్ట్రేలియా– ‘ఎ’ జట్టుతో తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత్– ‘ఎ’ బౌలర్లు అదరగొట్టారు. కంగారూ టాపార్డర్‌ను కకావికలం చేసి ఆది నుంచే చుక్కలు చూపించారు. భారత బౌలర్ల విజృంభణ కారణంగా ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 171 పరుగులే చేసి ఆలౌట్ అయింది.

**పుదుచ్చేరి వేదికగా**

కాగా భారత్– ‘ఎ’ జట్టుతో రెండు అనధికారిక టెస్టులు, మూడు అనధికారిక వన్డేలు ఆడేందుకు ఆసీస్ పురుషుల జట్టు ఇండియాకు వచ్చింది. ఇందులో భాగంగా అన్ని మ్యాచ్‌లు పుదుచ్చేరిలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో మంగళవారం మొదలైన తొలి అనధికారిక టెస్టులో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది.

**కుశాగ్రా సెంచరీ**

ఓపెనర్ సాయి సుదర్శన్ (57), ఆల్‌రౌండర్ తనుశ్ కొటియాన్ (69) అర్ధ శతకాలు బాదగా.. బుధవారం నాటి రెండో రోజు ఆట సందర్భంగా కుమార్ కుశాగ్రా శతకం పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 240 బంతులు ఎదుర్కొన్న ఈ వికెట్ కీపర్ బ్యాటర్.. 12 ఫోర్ల సాయంతో 113 పరుగులు రాబట్టాడు. మిగిలిన వారిలో అన్షుల్ కాంబోజ్ (23) చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు.

**ఆసీస్ టాపార్డర్ కుదేలు**

ఫలితంగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 117.3 ఓవర్లు ఆడి 334 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ క్రమంలో రెండో రోజు బ్యాటింగ్ మొదలుపెట్టిన ఆసీస్‌కు ఆది నుంచే షాకులు తగిలాయి. ఓపెనర్ కాంప్‌బెల్ కెల్లావే (2), వన్‌డౌన్ బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ (0) పూర్తిగా విఫలం కాగా.. కెప్టెన్ పీటర్ హ్యాండ్స్‌కోంబ్ (8) కూడా నిరాశపరిచాడు. మరో ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్ (76 బంతుల్లో 25), జేసన్ సంఘా కలిసి (64 బంతుల్లో 46) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే, షమ్స్ ములాని సంఘాను అవుట్ చేసి ఈ జోడీని విడదీయగా.. తుషార్ దేశ్‌పాండే కొన్‌స్టాస్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు.

**షమ్స్ ములానికి నాలుగు వికెట్లు**

ఆ తర్వాత ఆసీస్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఫిలిప్ (14) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరగా.. ఆల్‌రౌండర్ లియామ్ స్కాట్ 26



పరుగులు చేయగలిగాడు. మిగిలిన వారిలో ఫెర్గ్యూస్ 13, టాడ్ మర్ఫీ 12, బ్రెండన్ డాగెట్ 13 పరుగులు చేయగా.. కోరే రొచిసియోలి 4 పరుగులతో అజేయంగా నిలిచాడు.



ఈ క్రమంలో బుధవారం నాటి ఆట పూర్తయ్యేసరికి 55.3 ఓవర్లలో ఆసీస్ 171 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో లెఫ్టార్మ్ స్పిన్నర్ షమ్స్ ములాని నాలుగు వికెట్లతో చెలరేగగా.. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ తనుశ్ కొటియాన్ రెండు, పేసర్లు తుషార్ దేశ్ పాండే రెండు, అన్షుల్ కాంబోజ్, ప్రఫుల్ హింగే తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత్‌కు 163 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

## స్పోర్ట్స్

### బ్యాడ్మింటన్‌లో కాంస్యంతో సరి.. ఫైనల్‌కు చేరిన రోషిబిన

**ఇంటర్నెట్ డెస్క్:** ఆసియా క్రీడల్లో నాలుగో రోజు భారత్‌కు నాలుగు పతకాలు వచ్చాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను రజతం గెలుచుకోగా.. స్కీట్ పురుషుల, మహిళల విభాగంలో కాంస్యాలు వరించాయి.



తాజాగా భారత్ ఖాతాలో మరో కాంస్యం వచ్చి చేరింది. బ్యాడ్మింటన్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ సెమీస్‌లో ఓడిపోయింది. దీంతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. వుషు అథ్లెట్ రోషిబిన అద్భుతం చేసింది. వరుసగా రెండోసారి ఆసియా గేమ్స్ ఫైనల్‌కు చేరుకుంది. గత ఎడిషన్‌లో రోషిబిన రజతం నెగ్గింది. అంతకుముందు 2018లో కాంస్యం సాధించింది.

**చైనా చేతిలో ఓటమి..**

సెమీస్‌లో భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు తీవ్ర పోటీ ఎదురైంది. డిఫెండింగ్ ఛాంపియన్ చైనా ముందు నిలవలేకపోయింది. చివరికి 1–3 తేడాతో భారత్‌పై చైనా విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో లక్ష్య సేన్ ఓడిపోగా. సాత్విక్ – చిరాగ్ శెట్టి అద్భుతంగా ఆడి తొలి డబుల్స్‌లో గెలిచారు. అయితే, రెండో డబుల్స్‌తోపాటు సింగిల్స్‌లో భారత ప్లేయర్లు తేలిపోయారు. సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి.. డబుల్స్‌లో అర్జున్ – హరిహరణ్ కూడా ఓటమితో భారత్ సెమీస్‌లోనే వెనుదిరిగింది. దీంతో చైనా ఫైనల్‌కు చేరుకుంది.

**కబడ్డీలో సెమీస్‌కు..**

పురుషుల కబడ్డీ టీమ్ అదరగొట్టేస్తోంది. హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో పతకం ఖాయం చేసుకుంది. గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. ఏ దశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. చివరికి 48–25 తేడాతో భారత్ విజయం సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 11 పతకాలు ఉన్నాయి. అందులో ఒక స్వర్ణం, ఐదు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. పట్టికలో 13వ స్థానంలో ఉంది. చైనా (58), జపాన్ (48), దక్షిణ కొరియా (29), కజకిస్తాన్ (14), థాయ్‌లాండ్ (6) టాప్ –5లో కొనసాగుతున్నాయి.అదరగొట్టేస్తోంది. హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో పతకం ఖాయం చేసుకుంది. గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. ఏ దశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. చివరికి 48–25 తేడాతో భారత్ విజయం సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 11 పతకాలు ఉన్నాయి. అందులో ఒక స్వర్ణం, ఐదు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. పట్టికలో 13వ స్థానంలో ఉంది. చైనా (58), జపాన్ (48), దక్షిణ కొరియా (29), కజకిస్తాన్ (14), థాయ్‌లాండ్ (6) టాప్ –5లో కొనసాగుతున్నాయి.